ప్రజాశక్తి

శుక్రవారం 9 ఫిబ్రవరి 2024

8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విజయవాడలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

మైలవరం పోలీస్‌స్టేషన్ ఎదుట ఆశాల ఆందోళన

ఆశాల నిర్బంధం

- 'చలో విజయవాడ'ను అడ్డుకున్న పోలీసులు
- ఎక్కడికక్కడ అరెస్టులు
- పలు పోలీస్‌స్టేషన్లకు తరలింపు

సమస్యల పరిష్కారం కోసం ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం 'చలో విజయవాడ'కు బయల్దేరిన ఆశ కార్యకర్తలను ఉమ్మడి కృష్ణాజిల్లాలో పోలీసులు ఎక్కడికక్కడ నిర్బంధించారు. ముందస్తు నోటీసులిచ్చి బుధవారం రాత్రి నుంచే అదుపులోకి తీసుకున్నారు. విజయవాడకు బయల్దేరిన ఆశాలతో పాటు సిఐటియు నేతలను ఇళ్ల వద్ద, మార్గమధ్యలో వాహనాలను ఆపి అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు, కమ్యూనిటీ హాళ్లకు తరలించడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల తీరును వ్యతిరేకిస్తూ ఆశాలు ఎక్కడికక్కడ నిరసనలు తెలిపారు. పోలీస్‌స్టేషన్ల వద్ద బైటాయించి ఆందోళన చేశారు. వైద్య రంగంలో అన్ని రకాల పనులు తమతోనే చేయిస్తూ, చాలీచాలని జీతాలతో సరిపెట్టడం దారుణమని మండిపడ్డారు. వేతనాలు పెంచాలని, పని భారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లాలో పలు మండలాల్లో సుమారు 600 మంది ఆశా వర్కర్లను, సిఐటియు నాయకులను అరెస్ట్ చేసి ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 15 పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించారు. ఇప్పటికైనా ప్రభుత్వం యూనియన్ నేతలతో చర్చించి న్యాయమైన ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ డిమాండ్ చేశారు. ... వార్తలు లోపలి పేజీల్లో

అవనిగడ్డ బస్టాండ్‌లో తెల్లవారుజామునే మోహరించిన పోలీసులు

గుడివాడ పోలీస్‌స్టేషన్లో ఆశాల నిరసన

నేటి నుంచి గుణదల ఉత్సవాలు

వార్త 6లో

మెగా డిఎస్‌సి ఎండమావే..!

- ఉమ్మడి కృష్ణాజిల్లాలో 735 పోస్టులు రద్దు
- విద్యార్థులు లేరనే కారణంతో 650 పోస్టులు బ్లాక్ లిస్టులో
- ప్రస్తుతం 279 పోస్టులకే నోటిఫికేషన్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: ఎన్నికల తరుణంలో ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ నిరుద్యోగ యువతలో అసంతృప్తి, నిరసన వ్యక్తమౌతుంది. గత నాలుగున్నర ఏళ్లుగా మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ కోసం ఆశగా ఎదురుచూసిన వేలాది మంది నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది. తాజాగా విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో ఉమ్మడి కష్ణాజిల్లాలో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు 103, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 111, టీజీటీ పోస్టులు 65 మొత్తంగా 279 పోస్టులను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఫలితంగా ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు సంఖ్య తగ్గాయి. విద్యార్థులు లేక కొన్ని ఉపాధ్యాయ పోస్టులను ఇతర జిల్లాలకు బదిలీ చేయగా, మరికొన్ని పోస్టులను బ్లాక్ లిస్టులో పెట్టారు. గత ఏడాది ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ ఫలితంగా ఉమ్మడి కష్ణా జిల్లాలో ఖాళీల సంఖ్య (మిగతా 6లో)

సంఘీభావ ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి

- కేరళ ప్రభుత్వంపై మోడీ ప్రభుత్వ వివక్షను ఖండించాలి
- సంఘీభావ ధర్నాలో వామపక్ష నేతలు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడికి పాల్పడుతుందని, కేరళ ప్రభుత్వంపై మోడీ ప్రభుత్వ వివక్షను ఖండించాలని పలువురు వామపక్ష నేతలు అన్నారు. ఎపికి మొండిచేయి చూపుతున్న బిజెపి సర్కార్‌ను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేరళ ప్రభుత్వం పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్షను నిరసిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ఢిల్లీలో చేపట్టిన ధర్నాకు మద్దతుగా విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో గురువారం సంఘీభావ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి నిరంకుశత్వం నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు, ఫెడరల్ వ్యవస్థను (మిగతా 6లో)

కరుణించు... దయచూపే... గుణదలమాత

గుణదలమాత తిరునాళ్ళకు విచ్చేయుచున్న అశేషభక్తకోటికి స్వాగతం ! సుస్వాగతం !!

రండి... రక్షణ పొందండి... గుణదలమాత దీవెనలు పొందండి...

గుణదల లూర్దుమాత శతాబ్ది (నూరు) వసంతాల మహోత్సవాలు-2024

ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో

100 YEARS 1924 - 2024

దేవుని కృపావరప్రసాదాలకు పవిత్రవేదిక గుణదలమాత పుణ్యక్షేత్రం.
మహాసాధ్వీమణి, కన్య మరియ మానవ రక్షణకై మహోన్నత కుమారుని కని, పెంచి మనకందించిన మాతృమూర్తి.
ఈ సమస్త మానవాళికి చల్లని దీవెనలు, ఆయురారోగ్య, మహాభాగ్యములు ప్రసాదిస్తున్న గుణదలమాత నీకే వందనం !!!

విజయవాడ కతోలిక పీఠం, ఉమ్మడి కృష్ణాజిల్లా,
గుణదలమాత పుణ్యక్షేత్రం ఉత్సవ కమిటి

దేవినేని ఉమా సోదరుడు చంద్రశేఖర్ మృతి

చంద్రశేఖర్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు

ప్రజాశక్తి - కంచికచర్ల : మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు సోదరుడు దేవినేని చంద్రశేఖర్ (57) అనారోగ్యంతో అకాల మృతి చెందారు. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో 5 రోజుల క్రితం హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరారు. నాలుగురోజుల క్రితం గుండెకు శస్త్ర చికిత్స చేశారు. పరిస్థితి విషమించి గురువారం తెల్లవారుజామున చంద్రశేఖర్ మృతిచెందారు. చంద్రశేఖర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మధ్యాహ్నం మతదేహాన్ని కంచికచర్లలోని స్వగృహానికి తీసుకువచ్చారు. పరోక్షంగా అన్నదమ్ముల గెలుపునకు చంద్రశేఖర్ కృషి చేశారు. 2019లో మైలవరంలో సోదరుడు దేవినేని ఉమాకు వ్యతిరేకంగా వైసిపి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కెపి గెలుపునకు కృషి చేశారు. **చంద్రశేఖర్ కు పలువురు నివాళులు :**కంచికచర్లలో దేవినేని చంద్రశేఖర్ మృతదేహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి దేవినేని ఉమా, నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నందిగామ, మైలవరం ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, వసంత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, విజయవాడ తూర్పు వైసిపి ఇన్చార్జి దేవినేని అవినాష్, టిడిపి నాయకులు కేశినేని చిన్ని, పట్టాభి, యార్లగడ్డ వెంకట్రావు, గన్నె నారాయణ, ఎంఎస్ బేగ్, గొట్టిపాటి రామకష్ణ, నందిగామ, మైలవరం నియోజకవర్గాల టిడిపి, వైసిపి నాయకులు నివాళులర్పించారు.

డిఇఒను కలిసిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు నూతనంగా విధుల్లో చేరిన యన్ టి ఆర్ జిల్లా డి.ఈ ఓ యు.వి సుబ్బారావు ను గురువారం మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ రానున్న ఎస్.యస్.సీ.పరీక్షల్లో విద్యార్థులకి రెమెడీయల్ క్లాసుల్లో చక్కగా తర్ఫీదు ఇచ్చి మంచి ఫలితాలు సాధించేందుకు జిల్లాలో టీచర్లు కృషి చేయాలని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా డీఈఓ ను కలిసిన వారిలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్, యన్ టి ఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస రావు, ఏ .సుందరయ్య,జిల్లా కోశాధికారి పి .నాగేశ్వర రావు,జిల్లా సహాధ్యక్షురాలు డి.అపర్ణ జిల్లా కార్యదర్శి లు డి.హరి ప్రసాద్, యస్.చలపతి రావు, తదితరులు పాల్గొన్నారు

స్వామిదాస్ గెలుపునకు కృషి

ప్రజాశక్తి - గంపలగూడెం: ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాసు గెలుపునకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు మండల వ్యాప్తంగా ఉన్న కాపు నాయకులు కార్యకర్త (వైసిపి)లు తెలిపారు. గురువారం మండల వ్యాప్తంగా ఉన్న కాపులు వినగడప పేరంటాలు గుట్ట వద్ద మామిడి తోటలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, పలు గ్రామాల నాయకులు సమావేశంలో పాల్గొని రాజకీయ భవిష్యత్తుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా, మండల వ్యాప్తంగా ఇద్దరు కాపు నాయకులను సామాజిక వర్గ ప్రతినిధులుగా ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఊటుకూరు నుండి ఆలపాటి ఉమామహేశ్వరరావు, వినకడప నుండి పెమ్మిరాజు ఆంజనేయులు ఏకగ్రీవమైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రతినిధుల ఆధ్వర్యంలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి స్వామి దాసు గెలుపు దిశగా కాపు సామాజిక వర్గం పని చేయనున్నట్లు తీర్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కాపు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఆదేశాలతో యుద్ధ ప్రతిప్రదికన హైదరాబాద్ నుండి కొత్త పైప్ లైన్ సామాన్లు తీసుకువచ్చి మున్సిపల్ సిబ్బందితో గురువారం వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి పట్టణ ప్రజలకు తాగునీటిని పూర్తి స్థాయిలో అందిస్తామని తెలిపారు.3వ మున్సిపల్ కౌన్సిలర్ అనురాధ కిషోర్, మున్సిపల్ డిఇ, ఎఇలు శివకోటేశ్వరావు, హనుమంతురావు, హెడ్ వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై మహిళల ఆగ్రహం

ప్రజాశక్తి - ఏ కొండూరు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం ఏ కొండూరు మండలంలో మహిళల కేకలతో రసాభాసగా మారింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ఇందిరా కాంతి పదం ఆధ్వర్యంలో నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలు వందలాదిగా తరలించారు. వైసిపి నాయకులు మాట్లాడుతున్న సమయంలో మహిళలు పెద్ద సంఖ్యలో లేచి తాము 'మీ ప్రసంగాలు వింటాము కానీ ముందు మాకు మంచినీళ్లు పోయండి' అని కేకలు వేశారు. దీంతో రసాభాసగా మారగా వైసిపి నాయకులు డ్వాక్రా మహిళలకు సర్దిచెప్పారు. ఎంపిపి కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ నాలుగు విడతలుగా ఇప్పటికీ ఏ కొండూరు మండలానికి రూ 40 కోట్ల 20 లక్షల 943 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు నాలుగో విడతలో 1094 గ్రూపుల గాను 10 కోట్ల 27 వేల 523 రూపాయలు జమ అయినట్లు ఆయన పేర్కొన్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కషి చేస్తానని ఆయన అన్నారు. మాజీ జెడ్పిటిసి అధ్యక్షురాలు నల్లగట్ల సుధారాణి మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి భూక్య గనియా ఎంపిటిసి సభ్యుడు కోట పుల్లారావు కంభంపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు నరేడ్ల వీరారెడ్డి సర్పంచ్ టి.సురేష్ మాధవరం సర్పంచ్ కుక్కల సీతమ్మ వైకుంఠరావు జరపల జమలమ్మ పెద్దబాబు ఎంపిడిఒ ఎంఎస్ కె.పరమాత్మ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని ఎస్‌జిఎస్ కాలేజి ఆవరణలో నిర్వహించారు. ఇందులో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యం.రవి కుమార్ భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం కొనసాగించాలని, అతివేగం, ఓవర్ టేకింగ్, పరిమితికి మించి ప్రయాణికులను ఏకించుకోవటం వల్ల కలిగే ప్రమాదాల గురుంచి మరియు నూతన మోటార్ వాహనాల సవరణ చట్టం 2019లోని కఠినతరం నియమ నిబంధనల గురుంచి, హిట్ అండ్ రన్, నూతన చట్టం గురించి, ప్రమాద భాదితులను రక్షించే వ్యక్తులను సత్కరించే గుడ్ సమారిటన్స్ చట్టం గురించి ఆటో యజమానులకు, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆటో స్టాండ్ యూనియన్ ప్రసిడెంట్స్ సురేష్, దాసు, రంగా, డి సత్యనారాయణ మరియు ఆటో డ్రైవర్స్ మరియు కార్యాలయ సిబ్బంది ఆలం, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

వికలాంగుల పాఠశాలకు ఫ్యాన్ వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పిఎన్అర్ పౌండేషన్ చైర్మన్, బియ్యం కిరాణా వర్తక సంఘము అధ్యక్షులు, వాసవి కపుల్ క్లబ్ గౌరవ సలహాదారులు పేరూరి నరసింహారావు, భాగ్య లక్ష్మి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా గురువారం భవిత వికలాంగుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో వాసవికపుల్ క్లబ్ అధ్యక్షురాలు వాసా నాగమణి, వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ కర్లపాటి కొండా, నందనవనం ప్రెసిడెంట్ గోనుగుంట్ల ధనుంజయ్, వరగాని రాజశేఖర్, ఎంఇఒ చిట్టి బాబు, ప్రధానోపాధ్యాయులు శివరామ్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రమాదకర క్రిమినల్ చట్ట నిబంధనలను రద్దు చేయాలని, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు రావెళ్ళ శేషు కోరారు. పట్టణంలోని బస్టాండ్, కమల సెంటర్లలో ఆటో డ్రైవర్లకు సమ్మెకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ నిరుద్యోగులైన అనేకమంది రవాణా రంగంలో జీవనం సాగిస్తున్నారన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో ఫిబ్రవరి 16న జరిగే దేశ సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆశాల అరెస్టులు... నిర్బంధం

తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో చలో విజయవాడకు సిద్ధమయ్యారు. జిల్లాలోని పలుచోట్ల ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. మరికొన్ని చోట్ల గృహ నిర్బంధం చేశారు. దీంతో పలువురు నాయకులు దీన్ని ఖండించారు.

విజయవాడలో ర్యాలీగా వెళ్తున్న ఆశాలు

తిరువూరు : ఆశా కార్యకర్తలను, సిఐటియు నాయకులను పోలీసులు అడ్డుకొని తిరువూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. **ఏ.కొండూరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా వేటపాలెం మండలానికి చెందిన 12 మంది ఆశా వర్కర్లను గురువారం ఏ.కొండూరు పోలీసులు చీమలపాడు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఎ.కొండూరు మండలానికి చెందిన ఆరుగురు ఆశా వర్కర్లను ఆర్టీసీ బస్సు నుండి దింపి వారిని కూడా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఆశ వర్కర్లకు సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు ఐద్వా మహిళా మండలకార్యదర్శి ఆళ్ల ఉమాదేవి వ్యవసాయ కార్మిక రైతు సంఘం నాయకులు పి.ఆనందరావు ఆళ్ల అమ్మిరెడ్డిలు పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఉషారాణి శ్రీ కళ్యాణి జి.ప్రేమ వాణి శారద టిజవరలక్ష్మి టీ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు **కంచికచర్ల :** ఆశా కార్యకర్తలను కంచికచర్ల పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దొనబండ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఆశా కార్యకర్ధలను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నందిగామ రూరల్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్న ఆశా కార్యకర్తలను సాయంత్రం విడుదల చేశారు. పోలీసుల అదుపులో ఉన్న ఆశా కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్లిన సిఐటియు మండల అధ్యక్షుడు బెజ్జం భూషణంపై పోలీసు సిబ్బంది దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడారు. పోలీసులు తీరును పలువురు తీవ్రంగా ఖండించారు. **గంపలగూడెం:** రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్ల డిమాండ్ల సాధనకై తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేయడాన్ని సిపిఎం, సిఐటియు నాయకులు గువ్వల సీతారామరెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. గంపలగూడెం, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లను విజయవాడ వెళ్లకుండా అడ్డుకొని, అరెస్టు చేయడాన్ని తప్పు పట్టారు. పోలీసులు ముందస్తుగానే అదుపులోకి తీసుకున్నారు. **మైలవరం :** ఆశాలు, సిఐటియు నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి మైలవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తుగానే సిఐటియు నేత సిహెచ్.సుధాకర్‌ను, మరికొందరు ఆశాల అరెస్టు నిరసిస్తూ మైలవరం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు మాట్లాడారు. **విస్సన్నపేట :** ఆశా వర్కర్స్ విజయవాడలో గురువారం జరుగు చలో విజయవాడ ధర్నా అడ్డుకునేందుకు ముందుగా విస్సన్నపేట ఆశా వర్కర్స్‌ను పోలీస్‌లు హౌస్ అరెస్ట్ చేయటం జరిగింది. ఈ అరెస్ట్‌లో ప్రమీల, తిరుపతమ్మ, తదితరులు ఉన్నారు. **జగ్గయ్యపేట:** చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో ముగ్గురు ఆశా కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఇద్దరు ఆశ కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టును సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు సోమోజు నాగమణి ఖండించారు. **పెనుగంచిప్రోలు :** ఆశా కార్యకర్తలను పోలీసులు ముండ్ల పాడు అడ్డరోడ్డు 65వ నెంబర్ జాతీయ రహదారి వద్ద అడ్డుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వత్సవాయిలోని ఆశా కార్యకర్తలు గురువారం న్యాయమైన వారి సమస్యలు పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమానికి వెళ్ళుతున్న వారిని అడ్డగించి పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చారు. దీంతో సిఐటియు కార్యదర్శి దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్టేషన్ వద్ద పలు నినాదాలతో ఆందోళన నిర్వహించారు. ఆశా కార్యకర్తల అరెస్టులను ఖండించారు. **నందిగామ : ఎపి** ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న ఆశా వర్కర్లను వెళ్ళనివ్వకుండా ఇళ్ల దగ్గరికి వెళ్లి డ్యూటీ చేసే దగ్గరికి వెళ్లి ముందస్తు నోటీసులు ఇవ్వడం బెదిరించడం ఇళ్ల దగ్గర మగ పోలీసులతో హౌస్ అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గం అని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండ్ చేశారు.గురువారం నందిగామ పోలీసులు ఆశా వర్కర్ల ను అరెస్టు చేసి నందిగామ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు దౌర్జన్యమును ఆశా వర్కర్స్ సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ ఖండించారు.

విజయవాడ: ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం గురువారం తలపెట్టిన ధర్నాను భగ్నం చేసేందుకు పోలీసులు ఆశాలను, సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేయటాన్ని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. విజయవాడకు బయలుదేరిన ఆశా వర్కర్లను బస్సులు, ఇతర వాహనాల నుండి మార్గ మధ్యలో దించేసి పోలీస్‌స్టేషన్లకు తరలించడం దుర్మార్గమని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జ్యోతి, ఎ.కమల, సిఐటియు జిల్లా, మండల నాయకులు ఇ.వి.నారాయణ, సిహెచ్.సుధాకర్, బి.వెంకటేశ్వరరావు, కె.గోపాల్, బాలకృష్ణ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వి.నాగరాజు, విజయవాడ కార్పొరేటర్ బి.సత్యబాబు తదితర నాయకుల ఇళ్ల ముందు బుధవారం రాత్రి నుండి పోలీస్‌లు పహారా పెట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క చర్చల పేరుతో కాలయాపన చేస్తూనే మరోపక్క నిర్బంధానికి పూనుకోవడం గర్హనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆశాలకు మద్దతుగా ఇతర కార్మికవర్గాన్ని కూడా కలుపుకుని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

గంపలగూడెం

మైలవరం

నందిగామ

ఏ.కొండూరు

పెనుగంచిప్రోలు

తిరువూరు

కంచికచర్లలో

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి కల్కక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారుల సంఘ నూతన అధ్యక్ష , కార్యదర్శి లుగా ఎం.సునీల్,పి.మాధురి కిరణ్ లు ఎన్నికయ్యారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరిలో ఉపాధ్యక్షులుగా బి.అనంత లక్ష్మి, సహాయ కార్యదర్శి గా ఎన్.లక్ష్మి తేజస్వి , కోశాధికారిగా కె.శైలజ, ఎన్నికవ్వగ, కార్య వర్గ సభ్యులుగా సి హెచ్. శాంతా, జి.శ్రీదేవి, జి.శివ రామ కృష్ణ,సంజీవ్ కుమార్, ఃకి.శివ ప్రసాద్ లు ఎన్నికైనట్లు నూతన కార్యవర్గం తెలిపారు. నూతన కమిటీకి జిల్లాలోనే వ్యవసాయ అధికారుల,మరియు కార్యాలయాల ఉద్యోగులు ,సిబ్బంది అభినందలు తెలిపారు.

'విద్యావికాస్'లో ఫేర్‌వెల్ వేడుకలు

ప్రజావక్తి-గుడివాడ : స్థానిక బైపాస్‌రోడ్డులోని విద్యావికాస్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం ఏర్పాటు చేసిన సభలో పాఠశాల డైరెక్టర్లు ముప్పాల సుబ్బారావు, కామినేని సాంబశివరావులు మాట్లాడుతూ ఎన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించిన అక్షర జ్ఞానాన్నిచ్చిన గురువులను, స్కూల్‌ను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు వైసిపి ప్రసాద్, మాజీ ప్రిన్సిపల్ గండవనేని సాంబశివరావు, పాఠశాల సిబ్బంది. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న బోడే ప్రసాద్

మంచినీటి కోసం ఆందోళన

ప్రజాశక్తి-కంకిపాడు : మంచినీళ్ళు ఇవ్వాలని కోరుతూ కంకిపాడు మండల పరిధిలోని గంగూరులోని దళితవాడలో స్థానికులు జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు. మంచినీరు ఇవ్వడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. పాలకులకు వ్యతి రేకంగా రహదారిపై నినాదాలు చేయడంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. పెనమలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే . ఈ మంచినీటి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీఇచ్చారు.

ఘనంగా మనబడి బాలల సంబరాలు

ప్రజాశక్తి- కోడూరు : కోడూరులోని ఎంఆర్సి కార్యాలయం వద్ద కోడూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మనబడి బాలల సంబరాలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారిని తెహెరా సుల్తానా పాల్గొన్నారు. వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేత బహుమతులు ప్రధానం చేశారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది గొప్ప వ్యక్తులు అయ్యారని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే నని ఈసందర్భంగా తెలిపారు. సాయంత్రం వేళ జాతీయ నాయకుల , స్వతంత్ర సమరయోధుల వేషధారణలో కోడూరు పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ

బహుమతులు అందిస్తున్న దృశ్యం

కార్యక్రమంలో దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ, ఎంపీటీసీ బడే హేమ గంగాధర్, ముద్దినేని చంద్రావు, కొండవీటి వెంకటనారాయణరావు, కడవకొల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టం రద్దయ్యే వరకూ పోరాటం

న్యాయదేవత విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కల్కరేట్ (కృష్ణా) : వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టంపై న్యాయం గెలవాలంటూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయ వాదులు,న్యాయవాదుల గుమస్తాలు గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ని న్యాయదేవత విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి, కొట్టి రఘురాం లు మాట్లాడుతూ ప్రజలకు అన్యాయం చేసేలా పాలకులు తీసుకువచ్చిన నూతన భూ హక్కు చట్టం రద్దు చేయాలని చేస్తున్న పోరాటంలో ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందనే విశ్వాసం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టం రద్దయ్యేంతవరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, ఆలస్యమైనా న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బూరగడ్డ అశోక్ కుమార్, డి పోతురాజు, భాగ్యరాజు, ఎండి రిజ్వానుల్లా, మాజీ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎంపీ కొండయ్య, జీవీఎల్ నరసింహారావు, టి సత్యనారాయణ, శంకర్, పుప్పాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోడ్డు రూల్స్ పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని డిప్యూటీ ట్రాన్స్పోర్టు కమిషనర్ పురేంద్రరావు అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలు పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో గురువారం ఉయ్యూరు రవాణాశాఖ యూనిట్ కార్యాలయం పరిధిలో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని వాహనాలు నడిపేవారు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించ వలసిన నియమ నిబంధనలు వివరించారు. వాహనాలు నడిపేవారి చేతిలో వారి ప్రా ణంతో పాటు వాటిలో పయనిస్తున్న వారి ప్రాణాలు ఉంటాయని గుర్తుంచుకో వాల న్నారు. వాహనాల కండిషన్, రోడ్లపై వాహనం నడిపేవా రు పాటించవలసిన నిబంధ నలు సవివరంగా తెలియజేశారు. వాహనం నడుపుతూ సెల్ఫోన్ మాట్లాడం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. ఉయ్యూరు, గుడివాడ ఆర్టీవో లు సుబ్బారావు, విజయసారథి, ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరా వు, ఆర్టీసీ డిపో మేనేజర్ కె ఎస్ఆరికె ప్రసాద్, రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంక టేశ్వరరావు, సుబ్రమణ్యం, అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి పెదపారుపూడి : విద్యుత్తి చౌర్యం నేరమని, చౌర్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈఈలు టి.రామకృష్ణ కె.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పెదపారుపూడి మండలంలోని విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో అధికారులు 45 బందాలుగా ఏర్పడి 3059 గృహ సర్వీసులు, 62 వాణిజ్య సముదాయాలు సర్వీసులను తనిఖీ చేసినట్లు తెలిపారు. 206 సర్వీసులపై కేసు నమోదు చేసి ఐదు లక్షల 46వేల రూపాయలు జరిమానా విధించామ న్నారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతు న్నట్లయితే 9440812086, 9440817579, 9440812869 నెంబర్లకు తెలియజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి కె దశరథన్, ఏఈ ఎస్ ఏ ఎస్ వరకుమార్, ఏడీలు ఏఈలు జేఈలు, విద్యుత్ విజిలెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిని మోడల్ గ్రామంగా మార్చేందుకు ప్రణాళిక రూపొందించి శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రముఖ పర్యావరణవేత్త వేలేరు శ్రీనివాసన్ అన్నారు. గురువారం శ్రీనివాసన్ చల్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీఆర్ కే ప్రసాద్ - పద్మావతి దంపతులు, స్వచ్ఛ కార్యకర్తలు అభివృద్ధి చేసిన ప్రదేశాలు ఆయనకు చూపించారు. డంపింగ్ యార్డ్ పరిశీలించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి ఆధ్వర్యంలో సుందరీకరించిన ప్రదేశాలు పరిశీలించారు. పంచాయతీ అధికారులకు సూచనలు చేశారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తల శ్రమకు తన సలహాలు తోడైతే ఈ గ్రామం ఆదర్శనీయంగా నిలుస్తుందన్నారు. చల్లపల్లి సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ కాకి మాధవరావు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడును కలిసినట్లు తెలిపారు. చల్లపల్లిని మరింత ఆదర్శంగా మార్చేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారు వేలేరు శ్రీనివాసన్ సహకారాన్ని తమ గ్రామానికి అందించారని తెలిపారు.

పాముకాటుకు రైతు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : పాముకాటుకు గురై రైతుకు సకాలంలో వైద్యం అందక.. ప్రాణాలు కోల్పోయిన ఘటన గన్నవరం మండలం ముస్తాబాదలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన యాగంటి రవీంద్ర(44) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం తన జొన్న పొలంలో నీరు పెట్టేందుకు వెళ్లగా.. పాము కరిచింది. అప్ర మత్తమైన ఆయన.. స్థానికుల సాయంతో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చాడు. సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఆసుపత్రికి వెళ్లగా. సిబ్బంది ఎవరూ లేరు. హుటాహుటిన విజయవాడ బయ లుదేరి వెళ్తుండగా.. మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడంతోనే రైతు మతి చెందాడంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఉంటే బతికేవాడని కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. రవీంద్రకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి- ఉయ్యూరు : ఉయ్యూరు నగర పంచాయతీ పరిధి నాగన్నగూడెంలో బుధ వారం రాత్రి అగ్ని ప్రమాదం సంబవించి నిమ్మగడ్డ నరసింహారావు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావుకు చెందిన పూరిల్లు, గేదెల చావిడి, రెండు సూడి గేదెలు కాలిపోయాయి. ఇంటిలో నుంచి ఒక్క సారిగా మంటలు లేచి చుట్టుముట్టి పక్కనే ఉన్న గేదెల చావిడికి అంటుకుని అందు లో ఉన్న రెండు గేదెలు కాలి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ప్రమాదంలో నాలుగు లక్షలకు పైగా నష్టం వాటిల్లి ఉంటుందని అంచనగా అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం సంబవించి ఉంటుందని భావిసు బిస్తున్నట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో ఎన్టీఆర్ జిల్లా డిఎస్‌ఒ, ఎఎస్‌ఒ సివిల్ సప్లైస్ డిటి కలిసి గురువారం ఉదయం నిర్వహించిన తనిఖీలో రెండు ఆటోల్లో వచ్చిన 190 బస్తాల (95 క్వింటాల్స్) పేదలకు అందవలసిన రేషన్ బియ్యం అక్రమంగా లారీలోకి లోడ్ చేస్తూ ఉండగా పట్టుకున్నారు. ఈ కేసులో నిందితులుగా మాదిరాజు కృష్ణ శివ దీప్, నక్క నాగ వెంకటేశ్వరరావు, ఇంజుముడి రవి, లాగు బాలమురళిలపై 16ఎ, క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని రెండవ వార్డ్ బీసీ కాలనీకి చెందిన పెనుమూడి నాంచారయ్య అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడు తుండడంతో కాలనీ వాసుల ద్వారా సమాచారం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ నాయుడు గురువారం నాంచారయ్య కుటుంబం వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించి రూ 5 వేల రూపాయల సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తోట నరసింహానాయుడు, తోట శ్యామ్ కృష్ణ, అన్నపురెడ్డి రాంబాబు, ఆకుల మణికంఠ, బండి రెడ్డి, సురేష్ మోపిదేవి కోటేశ్వరరావు బాల తదితరులు పాల్గొన్నారు.

180 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోటరీక్లబ్, రోటరీ నేత్రవైద్యశాల ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించి 180మందికి నేత్ర, దంత పరీక్షలు చేశారు. రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటో రియంలో నిర్వహించిన శిబిరంలో రోటరీ వైద్యశాల నేత్రవైద్యులు వరలక్ష్మి, దంత వై ద్యులు అనిత సిబ్బంది, రోటరీక్లబ్ కార్యవర్గం పాల్గొని సేవలందించారు. వాహనాలు న డిపే డ్రైవర్లు నేత్ర పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు.

బిజెపికి కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించండి

మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : సిపిఎం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎంబి భవన్ కృష్ణ హోటల్ సెంటర్ జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, డి.కాశీనాథ్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సమన్వయ కమిటీ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మోడీకి మద్దతు పలికే వైసిపి టిడిపి జనసేన పార్టీలు మద్దతు ఇవ్వకూడదని మోడీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి 400 ఉన్న గ్యాస్ బండ ఈరోజు 1200 పెరిగిందని రాష్ట్రానికి సరైన రాజధాని కూడా లేకపోవడం దురదష్టకరమన్నారు. చెత్త పన్ను నీటి పన్ను మోటార్ పన్ను కరెంటు బిల్లులు విపరీతంగా పెరిగిపోవడం ప్రజలపై భారం అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రతకు వాలంటీర్లు పోరాడాలి

విజయవాడ : వాలంటీర్లకు ఉద్యోగభద్ర, హక్కులకు పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. 63వ డివిజన్ న్యూ రాజీవ్ నగర్ లో బాబురావు పర్యటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైసిపి ప్రజలను సంక్షేమం, రాష్ట్ర అభివద్ధిని చూపి ఓట్లు అడిగే ధైర్యం లేక వాలంటీర్ల ద్వారా ప్రజలను మభ్య పెట్టాలని నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వాలంటీర్లు, ఇతర సిబ్బందికి కుక్కర్లు, నగదు ఇచ్చి ప్రలోభ పెట్టాలని ప్రయత్నించటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

పశ్చిమ టికెట్‌ను కేటాయించాలి : నాగమణి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టిక్కెట్టును తెలుగుదేశం తరఫున తనకు కేటాయించాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడును కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలుగుదేశం మహిళా నాయకురాలు బంకా నాగమణి చెప్పారు. గురువారం పశ్చిమ నియోజకవర్గం ఆంజనేయవాగు సెంటర్లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొంటూ వస్తున్నానని ఆమె చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో మూడుసార్లు తమ తరపున పలువురిని తెలుగుదేశం కార్పొరేటర్లగా నిలబెట్టి గెలిపించుకున్నట్లు చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ఉన్న నగరాల సామాజిక వర్గానికి చెందిన తనకు ఈ దఫా టిక్కెట్ ఇస్తే మంచి మెజారిటీతో విజయం సాధిస్తానన్న ధీమాను నాగమణి వ్యక్తం చేశారు.

జనసేన, టిడిపితోనే వ్యాపారులకు పూర్వవైభవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వ్యాపార స్తులకు పూర్వ వైభోగం రావాలంటే జనసేన, టిడిపి ప్రభుత్వం రావాలని జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. గురు వారం ఇంటింటికి రాబో యే మన జనసేన టిడిపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గొల్లపూడి మహాత్మా గాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ అసోసియేషన్ హాల్ వద్ద నుండి అనంతరం కాంప్లెక్స్‌లోని వ్యాపారస్తులను, ముఠా కార్మికులను, ప్రజలను కలుస్తూ సమస్యలను మహేష్ అడిగి తెలుసుకున్నారు. మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని వ్యాపారస్తులకు వ్యాపారాలు లేక నరకయాతన అనుభవిస్తున్నారని విమర్శించారు. జనసేన నాయకులు జల్లి రమేష్, బొమ్ము రాంబాబు గోవిందలక్ష్మి, తిరుపతి అనూష, కూరాకులు సురేష్, గన్ను శంకర్, పాల్గొన్నారు

చిరు వ్యాపారుల పొట్టగొట్టద్దు

వన్‌టౌన్ : పార్కింగ్ పేరుతో చిరు వ్యాపారుల పొట్టగొట్టవద్దని ఎఐటియుసి హాకర్స్ యూనియన్ నగర కార్యదర్శి కొట్టు రమణారావు అన్నారు. గురువారం విజయవాడ వన్‌టౌన్‌లో గల చిత్తూరి కాంప్లెక్స్ పార్కింగ్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కింగ్ పేరుతో చిరు వ్యాపారు లను వేధిస్తున్నారని, దాదాపు 50 ఏళ్లుగా చిరు వ్యాపారులు అనేక రకాల వ్యాపారులు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.

ఆటోడ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

-'ప్రజాశక్తి' వార్తకు స్పందించిన టూటౌన్ సిఐ గణేష్

ఆటో డ్రైవర్ దాడి కేసులో అరెస్టు అయిన నవీన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని పితాని అప్పల స్వామి వీధి రాజా హైస్కూల్ పక్కన నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ జగదీశ్‌పై ఓ గుర్తు తెలియని వ్యక్తి ఈనెల 4వ తేదీ రాత్రి సమయంలో కత్తితో దాడికి పాల్పడిన సంఘటనపై ఈనెల 5వ తేదీ ప్రజాశక్తిలో 'ఆటో డ్రైవర్‌పై గుర్తు తెలియని వ్యక్తి దాడి' వార్త ప్రచురితమైన విషయం విధితమే. ఈ నేపధ్యంలో స్పందించిన టూటౌన్ సిఐ గణేష్ విచారణ చేపట్టి, సంబంధిత దాడికి పాల్పడిన వ్యక్తి దల్లి నవీణ్ అలియాస్ బిళ్ళను గురువారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొత్తపేట పితాని అప్పలస్వామి వీధికి చెందిన దల్లి నవీణ్ అనే వ్యక్తి ఈనెల 4వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో శ్రీనివాసమహల్ వద్ద గీసాల జగదీష్ అనే వ్యక్తి మీద కత్తితో జరిగిన దాడి కేసులో టూటౌన్ పోలీసులు దర్యాప్తులో వెల్లడైందని సిఐ గణేష్ తెలిపారు. విచారణలో భాగంగా జగదీష్‌పై దాడికి పాల్పడిని వ్యక్తి దల్లి నవీన్‌ను గురువారం ఉదయం రైల్వే అప్‌యార్డ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో అతని వద్ద 1240 గ్రాముల గంజాయి కూడా కలిగి ఉండటంతో ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా, నెల్లూరు జైలుకు తరలించినట్లు సిఐ గణేష్ తెలిపారు.

సిసి రోడ్డు అభివృద్ధి పనులకు ప్రారంభం

రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ వడివిజన్ మహంతిపురం ఖాదర్ వీధి, జాడాపాపయ్య వీధులు వర్షపు నీరు ముంపునకు గురవుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో స్థానిక 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ఈ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయమై కౌన్సిల్లో, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ నేపథ్యంలో రూ.12 లక్షల వ్యయంతో కార్పొరేషన్ జనరల్ బడ్జెట్ నుండి సిసి రోడ్లు మంజూరు చేశారు. దీంతో గురువారం ఈ రోడ్లను కార్పొరేటర్ బి.సత్యబాబు శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి. అప్పల నరసమ్మ. ఎస్కె బాజీ. రాణి. ఇమ్యూనిటీ సెక్రటరీ, సచివాలయం కార్యదర్శి పాల్గొన్నారు.

చిట్టి పార్క్ వద్ద దుర్గంధం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లోని సర్దార్ మరుపిళ్ల చిట్టి పార్క్‌ను గురువారం సందర్శించిన టిడిపి నాయకులు ఎంఎస్ బేగ్ అక్కడ దుర్గంధపూరిత అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అక్కడ ఉన్న మౌలిక వసతులపై బేగ్ స్పందిస్తూ పార్క్ అన్నది పేరుకే ఉంది గాని, పార్కులో ఉండవలసినటువంటి ఆహ్లాదకరమైన వాతావరణం లేదని, దుర్వాసనతో పక్కన ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఇలా ఉంటే పార్కుకి ప్రజలు ఎలా విచ్చేస్తారని ప్రశ్నించారు. త్వరితగతిన సుందరీకరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అందరివాడు సర్దార్ మరుపిళ్ల చిట్టి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ మరుపిళ్ళ చిట్టి అందరివాడని టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ కొనియాడారు. గురువారం చిట్టినగర్ సెంటర్‌లోని సర్దార్ చిట్టి విగ్రహానికి బేగ్‌తో పాటు పలువరు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుంజూ భూదానాలు చేసిన వ్యక్తి, నియోజకవర్గ అభివద్ధి ప్రజా సంక్షేమం కోసం పోరాడిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు చిట్టి అని నివాళులర్పించారు. గతంలో మా తండ్రి స్వర్గీయ ఎమ్.కె బేగ్ శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ పరిధిలోకి నగరాల అమ్మవారి గుడికి వెళ్లకుండా స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి దేవస్థానం అభివద్ధికి కృషి చేశారన్నారు.

పెనుగొలనులో పడకేసిన పారిశుధ్యం

పైపులైన్లు పగిలి తాగునీరు కలుషితం
పట్టించుకోని అధికారులు
ఇబ్బందులు పడుతున్న ప్రజలు

వృథాగా పోతూ డ్రెయినేజీలో కలిసిపోతున్న తాగునీరు

పెనుగొలను రోడ్డుపై చెత్త

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు, దుర్వాసన, పూడుకుపోయిన కాల్వ ఇదీ మండలంలోని పెనుగొలను గ్రామ పరిస్థితి. మండలంలో ఎక్కడ చూసినా అపారిశుధ్యమే దర్శనమిస్తోంది. పైపులైన్లు పగిలి తాగునీరు కలుషితమవుతోంది. ఈ సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని మండల వాసులు పెదవి విరుస్తున్నారు. మండలంలోని గంపలగూడెం, ఊటుకూరు, పెనుగొలను గ్రామాలు మేజర్ పంచాయతీలుగా కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి పెనుగొలను గ్రామపంచాయతీలో రోడ్లపైనే మురుగునీరు, పెంటకుప్పలు, ఎక్కడచూసినా చెత్తాచెదారమే కనిపిస్తుంది. పారిశుధ్యం పర్యవేక్షించాల్సిన పంచాయతీ అధికారులు పెద్దల ఆదేశాలకే పరిమితమై పరిపాలన కొనసాగిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు చెప్పకనే చెబుతున్నారు.

మురుగునీరు, దోమల బెడద

పెనుగొలను గ్రామంలో 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు 18వేలకు పైగా ఉన్నట్లు అధికారుల సమాచారం. దళితవాడలో నేటికీ మంచినీటి సౌకర్యం, కాల్వల్లో పూడికతీత, వీధిలైట్ల పనితీరును పట్టించుకునే నాథుడు లేడు. దీంతో దోమల బెడద, నిరంతర దుర్గంధంలోనే గ్రామస్తులు రోజులు వెళ్లదీస్తున్నారు. ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే వర్షాకాలంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. నాలుగు చినుకులు పడితే చాలు ఇటు రోడ్లపైన, ఇళ్లమధ్య మురుగు ఏరులై పారుతుంది. దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆస్పత్రుల పాలవ్వాల్సి వస్తుంది. గ్రామంలో మంచినీరు సైతం అన్ని గృహాలకు సరఫరా కావడం లేదని, రెండు కిలోమీటర్ల మేర నిత్యం వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో నేటికీ అధికారులు, నాయకుల అలసత్వంతో అటువంటి ముఖ్య విషయాలు గాలికి వదిలేసారని చెప్పవచ్చు. ఒక సందర్భంలో గత ఆరు నెలలు క్రితం జిల్లా పంచాయతీ అధికారి ఒకరు ఈ పారిశుధ్యంపై హడావుడి చేశారు.

తాగునీటి సమస్య

ఇంటింటా కుళాయి తీసుకుంటే తప్ప కుళాయి తీసుకోలేని కుటుంబాలకు నీరందడం కష్టతరమే అవుతుంది. గ్రామంలో ఎక్కడ కుళాయి ఇచ్చినా దాన్ని కంట్రోల్ చేసే వారు లేనందువల్ల నీరు వదిలినంతసేపు వృథాగా కాల్వలో కలిసిపోతుంది. ఈ విషయంపై సమాచారం ఇవ్వాలన్నా తమ గ్రామ అధికారులు ఎవరో కూడా తెలీనట్లు పరిస్థితి ఉందని చెబుతున్నారు. గ్రామ సర్పంచ్ గాని, కార్యదర్శి గాని స్వయం నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేకపోవడంతో అంత పెద్ద గ్రామానికి ఒకే ఒక నాయకుడు చెప్పిందే చేయాలి అన్న చందంగా పరిపాలన కొనసాగుతుంది. సదరు నాయకుడిని కలిసి సమస్యలు చెప్పాలంటే సామాన్యులకు సాధ్యపడక ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులను ఉన్నత అధికారులు గమనించి, గ్రామంలో పారిశుధ్యం, మంచినీరు, వీధిలైట్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టి ప్రజల బాగోగుల పునర్నిర్మాణానికి పునాదివేయాలని ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం : స్థానిక మహిళ

మా బజార్లో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. దళితవాడలో గల రాయిశెట్టి గూడెం బజారుకు చెందిన మహిళలు వాపోయారు. మాకు రహదారులు శుభ్రం చేసేవారు ఉండరు. కాలువలో పూడిక తీసి మురుగునూరు ముందుకు పంపేవారు లేకపోవడంతో దోమలు దుర్వాసన పెరిగిపోతుంది. దీనితో దోమలు పెడద,ఇంట్లో సైతం ఉండలేకపోతున్నాం. వెంటనే పరిశుభ్రం చేయాలి.

కేసులు పెడతామని బెదిరిస్తున్నారు : కొంచెం కృష్ణ

మా వైపు బజారు పంపు లేక నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నాం.నీటిని ఇంట్లోకి తెచ్చుకునేందుకు పంపు వేయమని అడిగితే వేయరు. వేసుకుంటామని చెబితే పంచాయతీ అధికారులు వచ్చి మమ్మల్ని బెదిరిస్తున్నారని తెలుపుతున్నారు. అవసరమైతే మీ మీద కేసులు పెడతామని అంటున్నట్లు రామాలయం వీధికి చెందిన కొందరు చెబుతున్నారు. ఆ వీధిలో బజారు పంపు మచ్చుకైనా కనిపించకపోవడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. నిత్యం వచ్చే నీరు సైతం కొద్దిగా వస్తుందని, అవి మా కుటుంబాలకు సరిపడక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.

ఇంట్లో ఉండలేకపోతున్నాం :

మా ఇంటి ముందు ఉన్న మురుగునీటి వాసనతో ఇంట్లో కూడా ఉండలేకపోతున్నాం. మురుగు కాలువతో నిత్యం ఇబ్బంది. ఎవరితో చెప్పినా మమ్ములను లెక్కచేయడం లేదు. అధికారులు మురుగు కాలవలు శుభ్రం చేయించి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. ఈ విషయమై సదరు పంచాయతీ కార్యదర్శి పోతురాజు చంద్రికను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

ఆశ వర్కర్ల అరెస్టు

- సిపిఎం, సిఐటియు నాయకుల ఖండన, సంఘీభావం

గన్నవరంలో...

గుడ్లవల్లేరులో...

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు ఇచ్చిన చలో విజయవాడను పోలీసులు అడ్డుకున్నారు. విజయవాడకు వస్తున్న కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఆశాల అరెస్టును సిపిఎం, సిఐటియు నాయకులు ఖండించారు. వారిని పరామర్శించి సంఘీభావం ప్రకటించారు.

ప్రజాశక్తి-గన్నవరం : ఆశ వర్కర్ల చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా నియంత్రించేందుకు గన్నవరం పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మండలంలోని పదిమంది ఆశా వర్కర్లను ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు అరెస్టు చేసి తీసుకువచ్చి గన్నవరం లోని రోటరీ క్లబ్‌లో పెట్టారు. సాయంత్రం ఐదు గంటలైనా వారిని ఇంటికి పంపకుండా నిర్బంధించారని ఆ సంఘం నాయకులు మండిపడ్డారు. పోలీసు నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను నిలువరించలేని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లం వెంకటేశ్వరరావు వారికి మద్దతుగా ఉన్నారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నాగలక్ష్మి, మరో 10 మందిని నిర్బంధించారు. పోలీసుల తీరు పట్ల తీవ్రంగా మండిపడ్డారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** సమస్యల పరిష్కారం కోసం ఛలో విజయవాడ ధర్నాకు వెళుతున్న ఆశ వర్కర్లను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. గుడ్లవల్లేరు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ల వర్ధ గుడివాడ రూరల్ సీఐ ఏసుబాబు, ఏఎస్ఐ సారథి బాబు, ఉమెన్ పోలీసులు అరెస్ట్ చేసి గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టయిన వారిలో సిఐటియు నాయకులు మద్దాల జగన్, ఆశ వర్కర్స్ నాయకులు జంగం ఇందిరా, రాజ్యలక్ష్మి, ఎం నాగలక్ష్మి, చందన ఉన్నారు. ఆశా వర్కర్ల అరెస్టులను సిపిఎం,టిడిపి నాయకులు ఖండించారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** ఉయ్యూరు పట్టణం మరియు మండల పరిధిలోని ఆశా వర్కర్లను పోలీసులు అడ్డగించి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన ఆశ వర్కర్లను ఉయ్యూరు కళ్యాణ మండపంలో మరికొంత మందిని కాటూరు లోని కళ్యాణ మండపంలో నిర్బంధించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బి రాజేష్ అన్నారు. నిర్బంధంలో ఉన్న ఆశా వర్కర్లకు సంఘీభావం ప్రకటించారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం కంకిపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు సంధ్య, కరుణలతోపాటు సీఐటీయూ మండల అధ్యక్షు రాలు రజని, మండలంలోని ఆశా వర్కర్లను పోలీసులు కంకిపాడులో ఈ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్బంధించారు. సమస్యల పరిష్కారం కోరుతూ శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నాకు ప్రభుత్వం చేస్తున్న అరాచక నిర్బంధాలకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ అన్నారు. సీఐటీయూ నాయకులు, వెంకటేశ్వరావు, రైతు సంఘం మండల కార్యదర్శి శివశంకర్ లు పాల్గొని ఆశాలకు సంఘీభావం ప్రకటించారు. అలాగే కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు, జిల్లా కార్యదర్శి పి.రంగారావు, నాయకులు వి. శివశంకర్, వి. వెంకటేశ్వరరావు. వి. జాన్‌మోజెస్, జె. రవి ఆశాలను పరామర్శించారు. **ప్రజాశక్తి పెడన :** కరోనా కష్ట సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చేసిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం మరిచిందని ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు స్వర్ణకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్నంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో గురువారం చలో విజయవాడ కార్యక్రమానికి వెళుతున్న 26 మంది ఆశ వర్కర్లను పోలీసులు అరెస్టు చేశారు . వీరందరినీ పట్నంలోని వాసవి ప్రార్ధన మందిరంలోనికి తరలించారు. ఈ సందర్భంగా స్వర్ణ కుమారి మాట్లా డుతూ న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వానికి విన్నవించడానికి చేస్తున్న కార్యక్రమాలకు ఇలా పోలీసులతో అరెస్టు చేయడం సబాబు కాదని దుయ్యాపట్టారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పంచల నరసింహారావు మాట్లాడుతూ మహిళ ఉద్యోగులు అంటేనే రాష్ట్ర ప్రభుత్వానికి చిన్నచూపు అన్నారు. యూనియన్ నాయకురాలు బేస్, లక్ష్మి, నున్నా విజయలక్ష్మి, షకీలా అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని సిపిఎం ఉంగుటూరు మండల పార్టీ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు అన్నారు. సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలంతా విజయవాడ ధర్నా కి బయలుదేరి వెళుతున్న వారిని పోలీసులు అడ్డగించి అక్రమంగా అరెస్టు చేసి ఉంగుటూరు పోలీస్ స్టేషన్ లో నిర్భందించారు. వీరిని పరామర్శించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారితో చర్చించి పరిష్కరించకుండా ఈ రకంగా నిర్బంధించడం అనేది పిరికి పంద చర్యని అన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు వెలిచేటి నాగరాజు తదితరులు ఆశాలను పరామర్శించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో చలో విజయవాడ పిలుపును పోలీసులు భగ్నం చేశారు. బుధవారం రాత్రి నుండి ఆశ వర్కర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి వారిని విజయవాడ వెళ్లకుండా అడ్డుకున్నారు తెల్లవారుజాము నుండి పోలీసులు అవనిగడ్డలోని ప్రధాన కోడళ్ళతో పాటు బస్టాండ్లో పులిగడ్డ చౌరస్తా వద్ద మాటు కాశి ఆటోలు బస్సులను తనిఖీ చేసి అనుమానం వచ్చిన ఆశ వర్కర్లను వెనక్కి పంపించి వేశారు. బస్టాండ్ లో ఎస్సై జి రమేష్ ఆధ్వర్యంలో ఎవరు బస్టాండ్ లోకి రాకుండా బస్సు ఎక్కకుండా అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చమని కోరడం కూడా నేరమైందని శాంతియుతంగా చేస్తున్న ధర్నాలను కూడా ప్రభుత్వం అణిచివేయడం జగన్మోహన్ రెడ్డి నియంత్రత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు.**ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలం బొమ్ములూరు వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెకోపోస్ట్ వద్ద సీఐ నరసింహమూర్తి పర్యవేక్షణలో పోలీసులు గురువారం తెల్లవారుఝామ నుండి వాహనతనిఖీలు నిర్వహించారు. టి.నరసాపురంకు చెందిన ఆశావర్కర్లు దేవమాత, విజయనిర్మల, తదితరులను బస్సులో వెలుతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో హనుమాన్జంక్షన్ ఎస్సై జనార్ధన్, వీరవల్లి ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో ఆయా పోలీసేస్టేషన్ల పరిధిలో ఉన్న 25 మంది ఆశావర్కర్లను ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీసేస్టేషన్లకు తరలించారు.ఆశావర్కర్ల అక్రమ అరెస్టులను బాపులపాడు మండలం సీఐటీయూ మండల అధ్యక్షుడు బేతా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. స్థానిక నాయకులతో కలిసి ఆశావర్కర్లకు మద్దతు తెలిపారు. వివిధ పోలీస్ర్టేషన్ల పరిధిలో అదుపులోకి తీసుకున్న ఆశావర్కర్లను స్వంత పూచీకత్తుపై సాయంత్రం పోలీసులు విడుదల చేశారు.**ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్లో 15 మందిని అదుపులోకి తీసుకోగా, ఒన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ వారు మరో 15 మంది విజయవాడ వెళుతున్న వారిని అదుపులోకి తీసుకొని గుడివాడ ఎన్జీవో హెూంలో తీసుకువచ్చి నిర్బంధించారు. సిపిఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డిని కూడా అరెస్టు చేశారు. నిర్బంధానికి గురైన వారిని సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి రజినిలు పరామర్శించారు. ఆశ వర్కర్స్ డిమాండ్స్ ని పరిష్కరించాలని కోరారు.

హనుమాన్‌జంక్షన్‌లో...

ఉయ్యూరులో...

కంకిపాడులో...

పెడనలో...

ఉంగుటూరులో...

మినుముకు తెగులు

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని మినుము పైరు పై తెగుళ్లు విజంభించడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రెండవ పైరుగా పదివేల ఎకారాల్లో మినుము సాగయింది. ఆకులపై పచ్చ పురుగు, లద్దె పురుగు, బూడిద తెగులు ఆశించడంతో పైరు పూర్తిగా దెబ్బతింటుందని కంగారుపడుతున్నారు. పోత వచ్చే ముందు తెగుళ్ల దాడితో తీవ్ర నష్టం కలుగుతుందని రైతులు తెలిపారు. ఈ తెగుళ్ళ నివారణ కోసం వేలాది రూపాయల ఖర్చుపెట్టి మందులు పిచికారి చేస్తున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల తెగుళ్ళ వ్యాప్తి వచ్చిందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ముందస్తుగా రైతులు పురుగు మందులు పిచికారీ చేసి పైరును కాపాడుకోవాలన్నారు. కేసరపల్లి, ముస్తాబాద్, సూరంపల్లి, బుద్ధవరం, అజ్జంపూడి, అల్లాపురం గ్రామాల్లో మినుములు తెగుళ్ల జోరు కనిపిస్తుంది. రైతులు రోజు పొలాల్లోనే ఉండి పురుగుమందులు పిచికారి చేస్తున్నారు. ఈ ఏడాది ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి ఉయ్యూరు : కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఏపీఎస్ఆర్టీసీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వి తులసీరామ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు సంయుక్తంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉయ్యూరు డిపో మేనేజర్ కు అందజేశారు.ఆర్.టి.సి. డిపోలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు సర్క్యులర్ ప్రకారం కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడంలేదన్నారు. ఈ.ఎస్.ఐ. పి.ఎస్. అమౌంట్ కార్మికుల ఖాతాలలో జమ అవుతున్నదీ, లేనిది తెలియడం లేదని, ఇ.ఎస్.ఐ లో కుటుంబ సభ్యులను చేర్చకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాబట్టి కార్మికులకు సంవత్సరానికి ఒకసారి పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ రశీదులు ఇవ్వాలని, ప్రతి 6 నెలలకు ఒకసారి పెరిగే డిఏతో కలిపి చెల్లించాల్సిన జీతం సర్క్యులర్ నోటీసు బోర్డులో పొందుపరచాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రతి నెలా 10వ తేది లోపు కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

డిగ్రీ మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను గురువారం విడుదల చేశారు. మొత్తం 5,733 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3,260 మంది విద్యార్థులు ఉత్తీర్ణలయ్యారు. 56.86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 19 వ తేదీ లోపు పునః ముల్యకనము నకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో గురువారం అతిథి ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ సి.సురేష్ రెడ్డి "రసాయన శాస్త్ర పరిశోధనలతో భవిష్యత్తు" అనే అంశంపై కీలకోపాన్యాసం చేశారు. ప్రస్తుతం భారతదేశం, ప్రపంచంలోనే అగ్రగామి దేశాలతో రసాయన శాస్త్రం లో పోటీ పడుతుందని, రానున్న రోజుల్లో రసాయనశాస్త్ర పరిశోధనలతో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగబోతుందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్నటువంటి విద్యార్థి లోకం పుస్తక పఠనం కి దూరమవుతుందని విద్యార్థులంతా కచ్చితంగా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని పుస్తకాలు చదవడం వల్లే మంచి విషయపరిజ్ఞానం వస్తుందని పరిశోధనలో ముందుకు రాణించగలుగుతారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎంవీ బసవేశ్వరరావు, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.డి.రామశేఖర రెడ్డి, రసాయణ శాస్త్ర విభాగ, రీసెర్చ్ పండితులు భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

మెగా డిఎస్‌సి ఎండమావే..!

గణనీయంగా తగ్గాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 11,500 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. పనిచేస్తున్నారు. మూడేళ్ల క్రితం డీఎస్సీ కోసం జిల్లా విద్యాశాఖ అధికారులు వివిధ క్యాటగిరీలలో 1,150 పోస్టు ఖాళీగా ఉన్నట్లు చూపారు.

ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 735 ఉపాధ్యాయు పోస్టులను మిగులుగా చూసినట్లు తెలిసింది. ఆయా సెక్షన్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడం, విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పెంచడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. మరోవైపు విద్యార్థుల సంఖ్య తగ్గిందనే నెపంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 650 పోస్టులను బ్లాక్ లిస్టులో ఉంచారు. ఈ పోస్టులు విద్యార్థుల సంఖ్య పెరిగితేనే భర్తీ చేస్తారని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో సెకండరీ గ్రేడ్ టీచర్లు 730 మందికి పైగా మిగులుబాటుగా ఉన్నట్లు గతంలో లెక్కలు చూపారు. కానీ బుధవారం ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్లో ఎస్జీటీ పోస్టులు 103 భర్తీ చేస్తామని ప్రకటించారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి సంబంధించి 107 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. తాజా నోటిఫికేషన్లో ఈ సంఖ్యను 111గా చూపారు.

ఎస్జీటీ పోస్టులకు డీఎడ్ చదివిన వారు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు బీఈడీ చదివిన వారే పరీక్ష రాయాలనే నిబంధన పెట్టడంపై కృష్ణాజిల్లాలోని సుమారు 70 వేల మంది డీఈడీ, బీఈడీ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతన విద్యా విధానం కూడా ప్రైవేట్ వ్యవస్థకు కలిసొచ్చింది. ప్రైవేట్‌కు విద్యార్థులు మొగ్గు చూపడంతో ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే ప్రభుత్వ పాఠశాలలు వెలవెలబోతున్నాయి.

నేటి నుండి గుణదల ఉత్సవాలు

• విద్యుద్దీపాలతో అలరిస్తున్న మేరిమాత పుణ్యక్షేత్రం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: దక్షిణ భారతదేశంలోనే అత్యంత ప్రసిద్ధ చెందిన పుణ్యక్షేత్రం గుణదల మేరిమాత ఆలయం వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వంద వసంతాలు పేరుతో ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభంకానున్నాయి. దీంతో గుణదల పరిసర ప్రాంతాలన్నీ ఉత్సవ వేడుకలతో కళకళలాడుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణ భారతదేశం నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు వస్తారు. దీంతో ఉత్సవ కమిటీ సుదూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. కార్పొరేషన్ అధికారులతో పాటు, పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే ఉత్సవాల నిర్వహణపై ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి సక్రమంగా నిర్వహించే విధంగా ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఎపిఎస్ఆర్‌టిసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి యాత్రికులు వచ్చే విధంగా ప్రత్యేక బస్సులను కూడా నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవాలు ప్రారంభంకానున్నాయి. విజయవాడ పీఠాధిపతులు తెలగతోటి జోసఫ్ రాజారావు వేడుకలు ప్రారంభించనున్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుండి పీఠాధిపతులు, గురువులు, మత పెద్దలు హాజరుకానున్నారు. ఉత్సవాలు ఈ నెల 9, 10, 11 తేదీల్లో జరగనున్నాయి. మూడు రోజుల పాటు యాత్రికుల కోసం ప్రత్యేక కార్యక్రమాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించేందుకు

ఉత్సవ కమిటీ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. బిషప్ గ్రాసి హైస్కూల్లో ఏర్పాటు చేసిన వేదికపై ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం గుణదల సోషల్ సర్వీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వంద వసంతాల వేడుకల పోస్టర్‌ను జనరల్ మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ ఆవిష్కరించారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు భూముల పరిశీలన : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు స్థలాల కేటాయింపునకు అనువైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఆయన క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, సమాచార శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పాత్రికేయులకు మూడు సెంట్ల ఇంటి స్థలం మంజూరుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి 1,277 దరఖాస్తులు స్వీకరించి రెవెన్యూ శాఖకు జాబితాను సమర్పించడం జరిగిందన్నారు. మండలాల వారీగా రెండో దశ పరిశీలన పూర్తి చేయాలన్నారు. విజయవాడ నగర సమీపంలో రూరల్ మండలంలోని కొత్తూరు-తాడేపల్లితో పాటు ఇబ్రహీంపట్నం, కంచికచర్ల మండలాల పరిధిలో జర్నలిస్టులకు స్థలాలు కేటాయించేందుకు అనువైన భూములను గుర్తించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి, నివేదికలను సమర్పించాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డిఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహన్‌రావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పీఆర్‌వో వీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి

రక్షించుకునేందుకు, రాష్ట్రాల హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేరళలో శాసనసభ చేసిన చట్టాలను గవర్నర్ ఆమోదించకుండా తొక్కి పెడుతున్నారన్నారు. గవర్నర్ కేంద్ర ప్రభుత్వ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిధులు విడుదల చేయకుండా కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోందన్నారు. ప్రధాని మోడీ, సిఎం జగన్ సెస్‌ల పేరుతో ప్రజలపై భారం మోపి పన్నుల రూపంలో దోచుకుంటూ ప్రజలను బానిసలుగా చేస్తున్నారని విమర్శించారు. టిడిపి, వైసిపిలు తమ పదవులు, ప్యాకేజీల కోసం రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ గవర్నర్లను అడ్డం పెట్టుకొని ఫెడరల్ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఖూనీ చేస్తోందన్నారు. గవర్నర్ల వ్యవస్థ వల్ల ఆర్థిక భారం తప్పితే ఉపయోగం లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు లౌకిక శక్తులు ఏకం కావాలన్నారు. విభజన చట్టంలోని హక్కులను సాధించుకోవడంలో సిఎం జగన్ వైఫల్యం చెందారన్నారు. చంద్రబాబు బిజెపితో జత కట్టడంపై ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 99 శాతం బిజెపికి వ్యతిరేకత ఉంటే దానికి భిన్నంగా వైసిపి, టిడిపి మోడీని మోస్తున్నాయని ధ్వజమెత్తారు. బిజెపిని, బిజెపి మిత్ర పక్షాలను ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, దడాల సుబ్బారావు, సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు వై.కేశవరావు, బోయి సత్యబాబు, బి.రమణరావు, కోట కళ్యాణ్, పి.కృష్ణ, నక్క వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన చెక్క సూర్యనారాయణగారి కుమారుడు శ్రీనివాసరావు, ఖమ్మం వారి నుండి సంజాయిషీ పొందిన మీదట యావన్మందికి తెలియజేయునది ఏమనగా :

నా సోదరుడైన చెక్క గణేష్ గుప్తా గారి తాలూకు ఆస్తులైన అంబాపురం, పిర్యాదినైనవరం, పాతపాడు గ్రామాలలో గల ఆస్తులకు సంబంధించిన కృష్ణాజిల్లా నున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ల నెం. 5780/2018, 3964/2014, 3335/2011, 1604/2008, 1603/2008, 497/2018, 664/2018, 1315/2014, 1314/2014, 1067/2021, 11452/14, 1214/2012 లను వారి మరణానంతరం సదరు డాక్యుమెంట్లను జిరాక్స్ కాపీలు తీసుకొనుట నిమిత్తం పటమట కరణంగారి బజారు వద్ద గల జిరాక్స్ షాపు వద్ద బండిలో పెట్టి వెళ్ళగా ది. 17-01-2024వ తేదీన ఉదయం 12-00 గం.ల సమయంలో సదరు పై డాక్యుమెంట్లు పోయినవి. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు తిరిగి ఇవ్వవలసినదిగా కోరడమైనది. సదరు పై డాక్యుమెంట్లను ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా దుర్వినియోగ పరచిన యెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడును. మరియు వారు చేయు క్లయిము చెల్లనేరవని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

విజయవాడ ఇట్లు
ది.08-02-2024

పి.పి.వి. సత్యనారాయణ
అడ్వకేటు, డి.ఎస్‌పి (రిటైర్డ్)
డోర్‌నెం.2-103, బల్లెంవారి వీధి,
ద్వారకామయి, టెలిఫోన్ కాలనీ,
రామవరప్పాడు - 520 108.
సెల్ : 98486 31566, 7013334507

NAME CHANGE

I,Narayan Singh S/o Ganesh Ram R/o D.No. 27-12-60, Ali Baig Street, Governorpet, Vijayawada, NTR Dt. A.P India - 520002. have changed my name from Narayan Singh S/o Ganesh Ram to NARAYAN SINGH RAJPUROHIT S/o GANESH JI RAJ PUROHIT on vide affidavit dated 08-02-2024 before Notary.

KONDAPALLI MUNICIPALITY

Sl. No.	Name of Work
1	Kondapalli Municipality would like to appoint 3rd party Quality assurance agency for conduction quality control tests for works. Sale of Tender schedule start date - Dt. 14-12-2023 Last date for Submission Dt. 16-12-2023 Opening of Technical bid - Dt. 16-12-2023 Cost of Tender Schedule - Rs. 1000/- The Commissioner, Kondapalli Municipality reserves all rights to cancel/ reject/ postpone/ fixup any special conditions.

Sd/- COMMISSIONER
Kondapalli Municipality

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం :10/2022

రాగి వెంకటరెడ్డి ... పిటిషనర్

వర్సెస్

గాయం నారాయణరెడ్డి మరియు వగైరాలు

.... రెస్పాండెంట్స్

టు

60 వ రెస్పాండెంట్

అయిన ఉడుముల వెంకట సుబ్బారెడ్డి,
తండ్రి సుబ్బారెడ్డి, R/o భవానిపురం,
కోళ్ల ఫారం రోడ్డు, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో మీరు 60వ రెస్పాండెంట్స్ అయి ఉన్నారు. కావున పై నెంబర్ కేసు తే: 23-02-2024దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది.కావున పై నెంబరు కేసుయందు మీకు ఎటు వంటి ఆక్షేపణలు ఉన్న యెడల తే: 23-02-2024 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేదీ : 08-02-2024

వాయిదా తేదీ : 23-02-2024 ఇట్లు

ఎస్.ఎం.బాషా,
పిటషనర్ తరపు అడ్వకేట్,
పొదిలి/దర్శి, ప్రకాశం జిల్లా,
ఫోన్ నెం: 9949435269.

గ్రామపంచాయతీ కార్యాలయం, చినతాడినాడ

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 01/2024 **తేది : 08-02-2024**

ఏలూరుజిల్లా, కలిదిండి మండలం, చినతాడినాడ గ్రామపంచాయతీ యందు 2024-25 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకుగాను సీల్డు టెండర్లు ది. 20-02-2024 ఉదయం 11-30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 01-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళల యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	ట్యాంక్ వాచర్	01-04-2024 నుండి 31-03-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-

కార్యదర్శివారి నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- శ్రీ గండికోట ఏసుబాబు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, చినతాడినాడ
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

సం/- ఎ.రాఘవేంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, చినతాడినాడ
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, పెదపులిపాక

ఆర్.ఓ.సి. నెం. 08/2024 **తేది : 08-02-2024**

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామపంచాయతీ నందు ఈ దిగువ చూపిన షెడ్యూలు ద్వారా పనులు నిర్వహణ 2024-25 సం॥నకు కాంట్రాక్టు ఏజెన్సీ ద్వారా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.19-02-2024వ తేదీ సోమవారం ఉదయం 10 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు 3 గంటల వరకు హాజరైన టెండరుదార్లు సమక్షంలో తెరువబడును. సదరు టెండర్లు నందు పాల్గొనువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి దాఖలు చేయవలెను. ఇతర షరతులు వివరములు పంచాయతీ కార్యాలయము పనివేళలలో తెలుసుకొనగలరు.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	కావల్సిన సిబ్బంది	ధరావత్తు
1,	2024-25 సం॥నకు **ప్రజారోగ్య నిర్వహణ** 1) పారిశుధ్య సిబ్బంది పనివారు 2) ట్రాక్టర్, వాటర్ ట్యాంక్ డ్రైవర్	18 1	19,000/-
2.	**వీధి లైట్లు నిర్వహణ** 1) ఎలక్ట్రీషియన్ 2) హెల్పర్	2	2,000/-
	మొత్తము	21	

గమనిక : 1) నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- వి.పద్మావతిదేవి, పంచాయతీ కార్యదర్శి,
పెదపులిపాక గ్రామపంచాయతీ,
పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయం, సానారుద్రవరం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.1/2024 **తేది : 08-02-2024**

ఏలూరుజిల్లా, కలిదిండి మండలం, సానారుద్రవరం గ్రామపంచాయతీ యందు 2024-25 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకుగాను సీల్డు టెండర్లు ది. 19-02-2024 ఉదయం 10-30 గంలకు గ్రామపంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళల యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	ట్యాంక్ వాచర్	01-04-2024 నుండి 31-03-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-
2.	స్వీపర్	"	"
3.	ఎలక్ట్రీషియన్	"	"

కార్యదర్శివారి నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- శ్రీమతి నున్న రాజేశ్వరమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, సానారుద్రవరం
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

సం/- ఎ.రాఘవేంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, సానారుద్రవరం
కలిదిండి మండలం, ఏలూరుజిల్లా

చంద్రశేఖరరావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఘంటసాల : చంద్రశేఖరరావు సామాజిక సేవలు చిరస్మరణీయమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం ఘంటసాల లో గొర్రెపాటి విద్యా ట్రస్ట్ కోశాధికారి, చల్లపల్లి విజయ హై స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర రావు సంతాప సభను నిర్వహించారు. గౌతమ బుద్ధుని చిత్రపటానికి, చంద్రశేఖరరావు చిత్రపటానికి బౌద్ధ గురువు బంతేజి, ఎన్నారై గొర్రెపాటి రంగనాథ బాబు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా బౌద్ధ సంప్రదాయాలతో విశేష పూజలు జరిపారు. బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఆచార్య ఎన్జీరంగా, కిసాన్ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య శిష్యుడుగా చంద్రశేఖర రావు ఆనాటి కాలంలోనే స్వతంత్ర పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుడిగా అనేక రైతాంగ పోరాటాలలో పాల్గొన్నారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య మాట్లాడుతూ ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ్ బాబు ఏర్పాటుచేసిన గొర్రెపాటి వెంకట్రాయలు- ఉదయభాస్కరమ్మ విద్యా ట్రస్ట్ కోశాధికారిగా ఉన్నతమైన వ్యక్తిత్వ విలువలతో అంకితభావంతో నియమ నిబద్ధత లతో విధులను నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు. గత 36 సంవత్సరాలుగా ఘంటసాల, చల్లపల్లి మండలాలలో పేదలకు పలు సేవలను అందించడంతో పాటు ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉపకార వేత నాలను గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ద్వారా అందజేసే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై గొర్రెపాటి రంగనాథ బాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకష్ణ జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ (రాజా), తెదేపా మండలాధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ప్రతినిధులు గొర్రెపాటి లీల కష్ణయ్య, కొండపల్లి రామకష్ణ, వేమూరి విశ్వేశ్వరరావు, ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు, చంద్రశేఖర రావు కుమారులు ఎన్నారై ఉదయ భాస్కర్, రాంబాబు, ప్రముఖులు గొర్రెపాటి పార్థసారథి, మొవ్వ శ్రీరామమూర్తి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

సచివాయలం, ఆర్‌బికె భవనాల ప్రారంభం

ప్రజాశక్తి ఘంటసాల : గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గురువారం ఘంటసాల మండల పరిధిలోని యండకుదురు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.28.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని తహసీల్దార్ విజయలక్ష్మి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, పరిపాలన సౌలభ్యం కోసం గ్రామాల్లో సచివాలయాలను ప్రారంభించి ప్రజలకు మేలైన సేవలు అందించటం జరుగుతుందన్నారు. రెండు రోజుల క్రితం నారా లోకేష్ ట్విట్టర్ లో టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామ సచివాలయాలను రద్దు చేస్తానని చెప్పటం దారుణమన్నారు. మళ్లీ జన్మభూమి కమిటీల దగ్గరకు పరిపాలన తీసుకురావాలని టీడీపీ యోచిస్తుందన్నారు. ఎవరికి ఎలాంటి లంచం ఇవ్వకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థ ద్వారా అందించటం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వంకు ప్రజలు అండగా ఉండాలన్నారు. తొలుత ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ఆయన వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజనికుమారి, జడ్పీటీసీ తుమ్మల మురళీ కష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు, ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, సర్పంచ్ లు ముళ్లపూడి పట్టాభి రామారావు, అంకం మారుతీరావు, గూడపాటి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్ పర్సన్లు గల్లా గిరీష్, తాతినేని వెంకట కష్ణారావు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-పమిడిముక్కల : పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులు నిర్వహిస్తున్నామని, అన్ని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో చదువులు చదివిస్తున్నామని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి-2 శ్రీనివాస్ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని మేడూరు సిబిసిఎంసి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, పాఠశాలలో పరిశుభ్రత, బోధనకు కావలసిన పరికరాలను ఆయన పరిశీలించారు. విద్యార్థి ఉపాధ్యాయ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తాడంకి, పమిడిముక్కల, కపిలేశ్వరపురం తదితరు పాఠశాలల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు.

పోలింగ్ కేంద్రాలు తనిఖీచేస్తున్న ఉయ్యూరు ఆర్డీవో రాజు

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి ఉయ్యూరు : ఉయ్యూరులో పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో డి రాజు గురువారం తనిఖీ చేశారు. ఏజీఅ ండీసీఎస్ కళాశాల, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, సీబీఎం స్కూల్, వీఆర్ కెఎం పా ఠశాలలో పోలింగ్ బూత్లను తనిఖీచేసి, పోలింగ్కు అవసరమైన ఏర్పాట్లను పరిశీలి ంచారు. నగరపంచాయతీ కమిషనర్ పి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరులో గురువారం నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో మండల పరిధిలోని 974 గ్రూపులలోని 9577 మంది అక్కచెల్లమ్మలకు 9 కోట్ల 76 లక్షల 50 వేల,7వందల,95 రూపాయల జంబో చెక్కును ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘాల సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేక జనసేన, బిజెపిలతో కలిసి వస్తున్న చంద్రబాబు మరోసారి కల్లబొల్లి మాటలు చెప్పేందుకు సిద్ధమయ్యా డన్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 70 శాతం రాజకీయ పదవులు ఇచ్చిన సీఎం జగన్ కు, ఎన్నికల తర్వాత పేద వర్గాలను పట్టించుకోని చంద్రబాబుకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎమ్మెల్యే నాని అన్నారు. జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, ఎంపీపీ సురేష్, వైస్ ఎంపీపీ సాయన రవి, వైసీపీ నాయకులు కోటప్రోలు నాగు, పాలేటి చంటి, ఉప్పాల రాము, పడమటి సుజాత, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ వై శ్రీనివాస్ వేమవరం కొండలమ్మ దేవస్థానం చైర్మన్ శేషం గోపి, మాజీ చైర్మన్ తాళ్లూరు మాధవ్, పిఎసిఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకర్ పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ కొడాలి నాని

సచివాలయం, ఆర్‌బికె కేంద్రం ప్రారంభం

మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఇందిరా కాలనీలో నూతనంగా నిర్మించిన సచివాలయం 2, అనుబంధ ఆర్‌బికే కేంద్రం మరియు విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం ప్రారంభించారు. గ్రామ ప్రధాన రహదారుల్లో ర్యాలీగా పర్యటించిన ఎమ్మెల్యే కొడాలి నాని, అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి, ఆర్‌సియం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించారు.

బాలశౌరిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : బందరు పార్లమెంట్ సభ్యులు జనసేన పార్టీ నాయకులు వల్లభనేని బాలశౌరిని అవనిగడ్డకు చెందిన జనసేన నాయకులు ఆత్మీయంగా కలిసినట్లు తెలిపారు. గురువారం గుంటూరులోని ఆయన స్వగహానికి వెళ్ళి బాలశౌరి తో పాటు ఆయన కుమారుడు అనుదీప్ ని కూడా కలిసినట్లు తెలిపారు. భవిష్యత్తులో జనసేన పార్టీకి అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేసి అవనిగడ్డ నియోజకవర్గం లోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని నియోజకవర్గ తరపున ఆయనను కోరినట్లు నాయకులు తెలిపారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి



వేణుగోపాలరావు, అవనిగడ్డ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు ఆళ్లమల్ల చందు బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి ఏసుబాబు బాలశౌరిని కలిసిన వారిలో ఉన్నారు.

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'

ప్రజాశక్తి-గుడివాడరూరల్: గుడివాడ మండలం గంగాధరపురం, చినఎరుకపాడు గ్రామాలలో తెదేపా నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమం గురువారం నిర్వహించారు. తొలుత గంగాధరపురం సెంటర్లో వెనిగండ్ల రాముకు తెదేపా, జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. పేద వికలాంగుడికి ఉచితంగా రాము ట్రైసైకిల్ పంపిణీ చేశారు. గుడివాడ మండల కల్లు గీత సొసైటీ అధ్యక్షుడు బోడిబాబు తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ తెదేపా ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల తెదేపా అధ్యక్షుడు వాసే మురళీ, జనసేన అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ మండలం ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. చల్లపల్లి పడమర వీధిలోని 73వ బూత్ పరిధిలో ఇంటింటికి పర్యటించి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మోర్ల. రాంబాబు , ఎంపీపీ కోట విజయ రాధికా, కష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, పట్టణ అధ్యక్షులు షేక్ నబీ గోరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలోని మూడవ వార్డులో టిడిపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో మహాశక్తి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ఉమ్మడి మేనిఫెస్టో ఆరు గ్యారెంటీ లకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పార్టీ నాయకులు బచ్చు రఘునాథ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గుడివాడరూరల్‌లో...

చల్లపల్లి మండలంలో..

విటిపియస్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ముఖ్యమంత్రి ఎన్నికల హామీల్లో భాగంగా విటిపిఎస్ కాంట్రాక్ట్ కార్మికుల అందర్నీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేయాలని విద్యుత్ కార్మికుల స్ట్రగుల్ కమిటీ జిల్లా నాయకులు పి.అనిల్ కుమార్ ఎం.మోహన్ రావు డిమాండ్ చేశారు. గురువారం విటిపిఎస్ పాత గేటు వద్ద స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు రీజినల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ వి.నాగరాజు అధ్యక్షతన జరిగిన ధర్నాలో స్ట్రగుల్ కమిటీ జిల్లా నాయకులు పి.అనిల్ కుమార్, ఎం.మెహన్‌రావు మాట్లాడారు. విటిపిఎస్ కాంట్రాక్ట్ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలని ఎన్నికల హామీలు అమలు చేయాలని విటిపిఎస్‌లో పనిచేస్తున్న మహిళలకు ప్రత్యేక భద్రత చర్యలు కల్పించాలని, ఓల్డ్ పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇపిఎఫ్ జిపిఎఫ్, పెండింగ్‌లో ఉన్న డిఎ వెంటనే రిలీజ్ చేయాలని ఏరియాస్‌గా చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలని, సేఫ్టీ కమిటీలో కాంట్రాక్ట్ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు.

విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగర పరిధిలోగల టిడ్కోగహ సముదాయంలో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రమును శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో 90 కోట్లు తో విద్యుత్ అభివద్ధి పనులు చేశామన్నారు. రుద్ర వరంలో విద్యుత్ ఉపకేంద్రం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అచ్చాబా ,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ చింత మౌనిక పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉద్యోగ నోటిఫికేషన్లు ఒక్కొక్కటిగా వెలువడుతున్న వేళ.. రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్లు,స్టడీ సెంటర్లలో ఇప్పటికే సందడి మొదలైంది.ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న ఆకాంక్షతో అభ్యర్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని డా.బి.ఆర్. అంబేడ్కర్ స్టడీ సెంటర్ నందు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేదీన అనగా శనివారం ఉదయం 11 గంటలకు గ్రూపు-1, గ్రూప్ -2 మరియు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సదస్సులో కాంపిటీటివ్ పరీక్షలకు అనుభవం ఉన్నతధికారులు మరియు అధ్యాపకులచే తర్ఫీదు ఇవ్వబడును అని ఆయన అన్నారు.కావున పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని కోరారు.

వాలీబాల్ పోటీలకు వెల్లటూరు జట్టు

ప్రజాశక్తి - మైలవరం : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో జి.కొండూరు మండలం వెల్లటూరు జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జట్టు సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 31న విజయవాడలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విజయవాడ సెంట్రల్ జట్టుతో జరిగిన ఫైనల్ పోటీలలో వెల్లటూరు జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. అయితే ఈ ఫైనల్ పోటీలలో విజయవాడ సెంట్రల్ జట్టు తరపున ఇతర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఆడినట్లు వెల్లటూరు జట్టు సభ్యులు, ఆ గ్రామ పంచాయతీకార్యదర్శి బసవ లింగేశ్వరరావు క్రీడానిర్వహకులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం వెల్లటూరు జట్టును ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు బుధవారం రాత్రి వెల్లటూరు జట్టు వెళ్లారు. జిల్లా తరపు రాష్ట్రస్థాయిలో ఆడనున్న వెల్లటూరు జట్టు సభ్యులను పలువురు అభినందించారు.

నేటి నుండి శత జయంతి మహోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వంద సంవత్సరములు పూర్తయినా సందర్భంగా మూడు రోజులపాటు శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ నెల 9,10,11వ తేదీల్లో నగరంలోనూ, భద్రాచలం శివాలయంలో శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ తలపెట్టడం జరిగిందని కాపా వంశీయులు అలయ ట్రస్ట్ నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబందించిన ఆహ్వాన పత్రం గురువారం అవిష్కరించారు. సందర్భంగా కాకతీయ - అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, డైరెక్టర్ కాపా కార్తీకేయ మాట్లాడుతూ తమ పూర్వికులు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం, మఠం వలన మేమం ఎంతో మంది భక్తులకు భోజన సౌకర్యం, వసతి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. శత జయంతి సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక పుస్తకాన్ని మీడియా ప్రతినిధులతో కలిసి ట్రస్ట్ సభ్యులు ఘనంగా అవిష్కరించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం లో పదో తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యా ర్థుల కు స్టడీ మెటీరియల్ అందజేశారు. నిపుణులైన ఉపాధ్యాయులు తయారు చేసిన స్టడీ మెటీరియల్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, దాత ముప్పిడి నాగేశ్వర రెడ్డి ఆర్థిక సహకారంతో అందించారు. నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివి, గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, గీతాంజలి, నారాయణ పాఠశాలలతో కలిపి మొత్తం తొమ్మిది పాఠశాలల విద్యార్థులకు ఐదు వందల పుస్తకాలు అందించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పి.భవాని, రెడ్డిగూడెం మండల గౌరవాధ్యక్షులు డి.ప్రకాష్,ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు టి.బాల భాస్కరరావు, కార్యదర్శులు కట్టా రవి బాబు, కట్టా విజయ్ పాల్గొన్నారు. వీరికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

12 నుంచి ఉద్యోగుల సమస్యలపై ఆందోళన

మాట్లాడుతున్న విద్యాసాగర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఐదేళ్లుగా ఉద్యోగ సమస్య పరిష్కారంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఉద్యోగ వర్గాలు చాలా అసంతృప్తితో ఉన్నాయి. ఇంతకాలం సహకరించాం... మా సహనాన్ని ఈ ప్రభుత్వం తేలికగా చూస్తోంది. మా సహనం నశించింది. ఇక ఉద్యమ బాట తప్పదని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో భవన్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం పాలనాపగ్గాలు చేపట్టి ఐదేళ్లు పూర్తికావస్తోంది. ఈ ఐదేళ్లలో ప్రభుత్వానికి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి ప్రభుత్వానికి పాలన, పాలనేతర అంశాలలో సంపూర్ణంగా సహకరించామన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు హక్కుగా రావలసిన డి ఎ బకాయిలను గత ఐదేళ్లలో ఒక్క డిఎ బకాయి కూడా ఉద్యోగుల ఖాతాలో జమ చేయలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాల కోసం ప్రకటించే పిఆర్‌సిలో కూడా ఉద్యోగులకు అన్యాయం చేసిన చరిత్ర స్వాతంత్రానంతరం ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. ప్రతి పి ఆర్ సి లోను సాధారణంగా జీతభత్యాల పెంపు ఉంటుందన్నారు. కానీ ఈ ప్రభుత్వం మాత్రం పెంచకపోగా తగ్గించిందని వివరించారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవోస్ కార్యదర్శి ఎండి ఇక్బాల్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ. సాంబశివరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సాయిరాం, పలువురు జిల్లా సంఘ నేతలు పాల్గొన్నారు

ప్రగతి పథంలో బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సభ్యులకు పంపిణీ చేసిన నికర ఋణాలు 100 కోట్లకు, టర్నోవర్ 190 కోట్లకు చేరుకుని ప్రగతిపథంలో పయనిస్తుందని సంస్థ చైర్మన్ వి.ఎ.ఆర్.కె. ప్రసాద్ అన్నారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులకు అవసరాలను తీర్చడంతో పాటు అతి తక్కువ వడ్డీకి ఋణాలు అందజేస్తున్నామన్నారు. ఇప్పటికి 75 వేల మంది సభ్యులతో 16 శాఖలతో రు. 32 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయని తెలిపారు. అతి పెద్ద పరపతి సంఘంగా సొసైటీ గుర్తింపు సాధించిందని తెలిపారు. పురోహిత మిత్ర పథకం కింద నలుగురికి కొక్కొరికి గ్రూపుకు రూ.1.60 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. అర్చక మిత్రపథకం ద్వారా 157 మంది అర్చకులకు రూ.5.12 కోట్లు . సత్యదేవ మిత్ర పథకం ద్వారా 181 మందికి అన్నవరం పురోహితులకు 5.48 కోట్ల ఋణాలు అందించామని తెలిపారు. బ్రాహ్మణుల్లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారుచేసేందుకు ఒకొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఇప్పటికి 902 మందికి రూ.17.67 కోట్ల రూపాయలు బ్రాహ్మణ బిజినెస్ లోన్ కింద మంజూరుచేసినట్లు తెలిపారు.

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం : సిపిఎం

పైపులైన్‌ను చూస్తున్న సిహెచ్.బాబూరావు, తదితరులు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్: పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవచ్చుని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తెలిపారు. గురువారం 62వ డివిజన్ కొత్త రాజీవ్ నగర్‌లో బాబూరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ నగర్, హుడా కాలనీ, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో మంచినీళ్లు నెలల తరబడి రాకపోవడంతో ఈ ప్రాంతంలో ప్రజలు మంచినీళ్లు కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నా అధికారంలో ఉన్న వైసిపి కార్పొరేటర్, ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ సమస్యపై సిపిఎం ఆధ్వర్యంలో అనేక రూపాల్లో పోరాటాలు చేసినా ఫలితంగా రాజీవ్ నగర్, హుడా కాలనీలో బోర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం ప్రస్తుతం వైసిపి ప్రభుత్వాలు అద్దె దారులందరికీ ఇళ్లిస్తామని చెప్పి ప్రజల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి నేటికీ ఏ ఒక్కరికీ ఇల్లు కేటాయించలేదని గతంలో ప్రభుత్వం టిడ్కో ఇళ్ల పేరిట మోసం చేసిన విధంగానే జగనన్న ఇళ్ల పేరిట వైసీపీ ప్రభుత్వం ఇల్లు చూపించకుండానే మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మోసగించకుండా ఎన్నికల షెడ్యూల్ రాకుండానే ఇల్లు కేటాయించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, 62, 63 డివిజన్ల సిపిఎం నాయకులు బొంగు రాంబాబు, ఎన్.నాగేశ్వరరావు, పి.సాంబిరెడ్డి, బొంగు అమ్ములు, ఎ.నాగబ్రహ్మం షేక్ మునాఫ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

తిరుపతిరావును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కాచవరం, దాములూరు, కేతనకొండ, కోటికలపూడి, మూలపాడు, కిలేశపురం జూపూడి,ఇబ్రహీంపట్నం, తుమ్మలపాలెం, గుంటుపల్లి, కొండపల్లి, గ్రామాల్లో మైలవరం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్. సర్నాల తిరుపతిరావు ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని వైసీపీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లోని సర్పంచ్‌లను, ఎంపిటిసి సభ్యులను, వార్డ్ మెంబర్లను, ముఖ్య నాయకులను, జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ గరికపాటి శ్రీదేవి రాంబాబు, ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ లను, ఇబ్రహీంపట్నం మండల వైసిపి కన్వీనర్ బొంతా సాంబశివరావును, వైసీపీ కౌన్సిలర్ జోగి రాము, పార్టీ అభిమానులను కలుసుకొని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, పుష్పగుచ్చంతో సన్మానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తమకు శిరోధార్యమని ఆయన ఎంపిక చేసిన అభ్యర్థులను గెలిపించు కోవటానికి మేమందరం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులను పరిచయం చేశారు. అనంతరం వైసిపి ఇన్చార్జ్ తిరుపతిరావు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో వైసిపి గెలుపు కోసం అందరం సమిష్టిగా కృషి చేద్దామని మైలవరం నియోజకవర్గాన్ని గెలిపించి జగనన్నకు కానుకగా ఇద్దామని అన్నారు. వైసిపి గెలుపు కోసం నడవడానికి సిద్ధపడిన వారందరికీ కతజ్ఞతలు తెలిపారు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఎక్స్ కవర్7 ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శామ్‌సంగ్ మొదటిసారిగా గెలాక్సీ ఎక్స్ కవర్7ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు ఎం.జి.రోడ్డు షోరూమ్ మేనేజర్ కె.ఎం.కె. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేగవంతమైన కనెక్టివిటీని అందించడంతో పాటు బలమైన కేస్, ఫోర్టిఫైడ్ గ్లాస్‌డిస్‌ప్లేతో, గెలాక్సీ ఎక్స్ కవర్ 7 మిలిటరీ గ్రేడ్ డ్యూరబిలిటీ ప్రమాణాలకు కట్టుబడి ఉంటుందన్నారు. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వర్షంతో సహా తీవ్రమైన వాతావరణ పరిస్థితులును తట్టుకునే విధంగా రూపొందించారన్నారు. ఈస్మార్ట్ ఫోన్ నీరు, ధూళిని సమర్థవంతంగా పనిచేయడంతనో పాటు 1.5 మీటర్ల ఎత్తు నుండి కిందపడినా తట్టుకునే విధంగా రూపొందించారని తెలిపారు.

గడపగడపకూ కార్యక్రమంలో వెలంపల్లి, తదితరులు

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : 28వ డివిజన్ భానునగర్ ఏరియా తదితర ప్రాంతాల్లో ఏపీ ఫైబర్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, స్థానిక వైసిపి డివిజన్ ఇన్‌ఛార్జ్ కనపర్తి కొండా తదితరులతో కలిసి ప్రతి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. మధురానగర్ ఆర్‌యుబి పనులు 95 శాతం పూర్తయిందన్నారు. ఈ నెలాఖరులోపు మధుర నగర్ ఆర్.యు.బి బ్రిడ్జిని ప్రజలకి అందుబాటులో తీసుకొస్తాం అన్నారు. గత ప్రభుత్వం ఆర్‌యుబి పనులను తుంగలో తొక్కిందన్నారు. మధురానగర్ ప్రజలకు ట్రాఫిక్ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం అని తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డికి క్యాడర్ ప్రధాన బలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, సెంట్రల్ నియోకవర్గ కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్లోకి కైనెటిక్ ఈ లూనా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్ ఈలూనా, అత్యాధునిక డిజైన్లతో మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ సీఈవో సలజ్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని కైనటిక్ షోరూమ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లూనా ద్విచక్ర వాహనాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధునాత సాంకేతికతతో, స్టైలిష్, మల్టీ యుటిలిటీ ఎలక్ట్రిక్ టూ వీలర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇది హై స్పీడ్ ఎలక్ట్రిక్ టూ వీలర్ అని, 100 శాతం డిజైన్ చేయడంతో పాటు ఇంధన పొదుపుతో పాటు శబ్ధం ఉండదని తెలిపారు. ఇప్పటికే కైనటిక్ సంస్థ ఎంతో మందిని ఆకట్టుకుంటుందని లూనా పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపడంతో పాటు మల్టీ పర్పస్ వాహనంగా వినియోగిస్తారని అటువంటి వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.